بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحْمَدُهٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِهِ الْکَرِیْمِ    وَعَلٰی عَبْدِهِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 06.05.2022 (Telugu)**

# హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప ఖలీఫా హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ రజియల్లాహు తఆలా అన్హు సద్గుణముల విశ్వాసభరిత ప్రస్తావన

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 06.05.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

**అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ రజియల్లాహు తఆలా అన్హు గురించి గత ఖుత్బాలలో ప్రస్తావన జరుగుతుండెను. వారి హయాంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమముల గురించి కొన్ని విషయములు ఇప్పుడు తెలుపుతాను. తద్వారా అప్పటి కఠిన పరిస్థితులను అంచనా వేయవచ్చును.

**పంపించిన 11 సైన్యములలోని మొదటి సైన్య వివరములు:**

పదకొండు సైన్యములు పంపించబడెనని ఇంతకుముందు ప్రస్తావించబడెను. వాటిలోని మొదటి సైన్యపు యుద్ధము గురించి వివరములు ఇట్లు గలవు. తులైహా బిన్ ఖువైలద్, మాలిక్ బిన్ నువైరహ్, సజాహ్ బిన్తె హారిస్, ముసైలమ కజ్జాబ్ మొదలగు తిరుగుబాటుదారులైన మార్గభ్రష్టులు, బూటకపు ప్రవక్తలను శిక్షించుటకు ఈ సైన్యము పంపించబడెను. హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) ఒక పతాకము హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి)కు అప్పగించి, వారికి ఇట్లు ఆదేశమిచ్చిరి. తులైహా బిన్ ఖువైలద్‌ను దండించుటకు వెళ్లండి. ఆ తర్వాత బుతాహ్‌లో మాలిక్ బిన్ నువైరహ్‌తో యుద్ధము చేయుము. వారు యుద్ధము చేయాలని పట్టుబట్టినచో నువ్వు కూడ యుద్ధము కొనసాగించుము. ఒక కథనము ప్రకారము హజ్రత్ ఖాలిద్ (రజి)కు ఇట్లు ఆదేశమిచ్చిరి. తులైహా, ఉయైనహ్ బిన్ హిస్న్‌ను ఎదురించుటకు వెళ్లండి. అప్పుడు బనూ అసద్ ఒక చెలిమ అయిన బుజాఖలో విడిది చేసి వుండిరి.

**అల్లాహ్ ఖడ్గములలో ఒక ఖడ్గము:**

తిరుగబాటుదారులతో యుద్ధము చేయుటకు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి)కు కొరకు పతాకము సిద్ధము చేసిన తర్వాత హజ్రత్ అబూబక్ర్ (రజి) ఇట్లనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించినట్లు నేనిట్లు విన్నాను. ఖాలిద్ బిన్ వలీద్ (రజి) చాలా మంచి దాసుడు, మా సోదరుడు, అతడు అల్లాహ్ ఖడ్గములలో ఒక ఖడ్గము. దానిని అల్లాహ్ తఆలా అవిశ్వాసులు, దాంబికులకు వ్యతిరేకంగా నిలబెట్టాడు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి)ను తులైహా, ఉయైనహ్ వైపు హజ్రత్ అబూబక్ర్ (రజి) పంపిరి. ఈ ఇద్దరు వ్యతిరేకుల కొంత పరిచయం ఇట్లు గలదు.

**మాంత్రికులైన తులైహా, ఉయైనహ్ విరోధుల సంక్షిప్త పరిచయం:**

తులైహా బిన్ ఖువైలద్ బిన్ నౌఫల్ బిన్ నజలుల్ అసదీ బూటకపు ప్రవక్తృత్వ దారులలో ఒకడు. అతడు దైవ ప్రవక్త సల్లం పవిత్ర జీవితములోనే చివరి కాలములో ప్రత్యక్ష్యమయ్యెను. వారి సల్లం జీవితములోనే అతడు మార్గభ్రష్టుడయ్యెను. ప్రవక్తృత్వ ప్రకటన చేసెను. సుమైర ప్రాంతమును తన సైనిక కేంద్రముగా మార్చుకొనెను.

అతడు ప్రకటన చేసినప్పుడు ప్రజలు అతని అనుచరులుగా మారిరి. ప్రజలు దుర్మార్గులగుటకు మొదటి కారణము ఇట్లు సంభవించెను. అతడు తన జాతితో ప్రయాణిస్తున్నప్పుడు మంచి నీరు ముగిసిపోయెను. కావున ప్రజలకు తీవ్ర దాహముతో అలమటిస్తుండిరి. అతడు ఎంతో చాకచక్యముతో వ్యవహరిస్తు ప్రజలతో ఇట్లనెను. మీరు నా అశ్వము ఆలాల్ మీద స్వారి అయి కొన్ని మైళ్లు వెళ్లినచో అక్కడ మీకు మంచినీరు లభించును. వారు అలాగే చేసిరి. కావున వారికి మంచినీరు లభించెను. తద్వారా గ్రామీణులు ఈ మోసమునకు బలైరి. అతని నిరాధార మాటలలో గల మరొక విషయము ఏమనగా నమాజులలో సజ్దాలను తొలగించెను. ఆకాశము నుండి అతనిపై దివ్యవాణి అవతరిస్తుందని ప్రచారము చేయబడెను. ఇలా అతడు సాహిత్యముతో కూడిన అద్భుత పంక్తులను దివ్యవాణిగా వినిపించేవాడు. చరిత్ర ద్వారా తెలుస్తున్నదేమనగా మూర్ఖత్వ కాలములో మాంత్రికులు సాహిత్యముతో కూడిన అద్భుత పంక్తులను ప్రవేశపెట్టి వారిని భయభ్రాంతులకు గురి చేసేవారు. తులైహా కూడ మాంత్రికుడే. తులైహా అసదీ తుచ్ఛ మనస్సు అతనిని మోసమునకు గురి చేసెను.

అతని సమస్య రోజు రోజుకు బలపడెను. ఈ సమస్య గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సమాచారము అందినప్పుడు వారు సల్లం జిరార్ బిన్ ఆజూర్ అసదీని అతనితో పోరాడాలని పంపిరి. కాని ఇది జిరార్‌కు సాధ్యము కాని విషయము. ఎందుకనగా సమయానుసారము అతని శక్తి పెరిగిపోయెను. ప్రత్యేకంగా అసద్, ఘత్ఫాన్ ఇద్దరు మిత్రపక్షములు అతనిని విశ్వసించిన తర్వాత అతని బలము మరింత పెరిగిపోయెను. ఇంతలోనే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరపమపదించిరి. కాని తులైహా సమస్య పరిష్కరించబడలేదు. హజ్రత్ అబూబక్ర్ (రజి) ఖలీఫాగా బాధ్యతలు స్వీకరించినప్పుడు తిరుగుబాటుదారులను శిక్షించుటకు సైన్యమును సిద్ధము చేసి, సైన్యాధికారులను నియమించిరి. ఇతని వైపు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) నాయకత్వములో సైన్యమును పంపించిరి. వీరు కేవలం మార్గభ్రష్టులు కారు లేదా ప్రవక్తుత్వ దావాదారులు మాత్రమే కాదు. వీరు ముస్లిములతో యుద్ధములు సైతం చేసేవారు. వారికి నష్టము కలిగించుటకు ప్రయత్నించేవారు.

**ఉయైనహ్ బిన్ హిస్న్ ఎవరు?**

ఇతడు మక్కా విజయము కంటే ముందు ఇస్లాం స్వీకరించెను. ఇలాగే హునైన్, తాయిఫ్ యుద్ధములో కూడ పాల్గొనెను. కాని సిద్దీఖ్ హయాంలో తిరుగుబాటుదారులైన మార్గభ్రష్టులతో కలిసి మార్గభ్రష్ట కుట్రకు పాల్పడెను. తులైహా వైపు మొగ్గు చూపెను. అతని బైఅత్ చేసెను. కాని అనంతరం ఇస్లాం వైపు తిరిగి వచ్చెను.

అబ్స్, జుబ్యాన్, వారి అనుచరులు బుజాఖా ప్రాంతములో సమావేశమైరి. తై తెగ శాఖలైన బనూ జదీలా, ఘౌస్‌లకు మీరు తక్షణము నా వద్దకు చేరుకోవాలని తులైహా సందేశము పంపెను. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి)ను జుల్ కిస్స నుండి పంపేకంటే ముందే హజ్రత్ అదీ (రజి)తో ఇట్లనిరి. తై తెగ ప్రజలు నాశనము కాక ముందే నువ్వు వారి వద్దకు వెళ్లుము.

హజ్రత్ అదీ (రజి) తమ జాతి వద్దకు వచ్చి, వారిని ఇస్లాం వైపు ఆహ్వానించి, వారిని హెచ్చరించిరి. వారిట్లనిరి. అబుల్ ఫసీల్ (కొందరు ప్రజలు అవమానించుటకు హజ్రత్ అబూబక్ర్ (రజి)ను ఒంటె పిల్ల తండ్రి అని అనేవారు.) కు విధేయత వహించము. అప్పుడు క్రూరమైన దాడులు సలుపే సైన్యము వచ్చునని, రక్తపాతము ప్రజ్వరిల్లునని, ఎవరికి ఆశ్రయము లభించదని హెచ్చరించి, నచ్చచెప్పిరి. అప్పుడు మీరు హజ్రత్ అబూబక్ర్ (రజి)ను ఫుహలుల్ అక్బర్ (ప్రతి పశువుకు మగ) అనే బిరుదుతో గుర్తింతురు. తై తెగ ప్రజలు వారి మాటలను విని ఇట్లనిరి. అటులైనచో మీరు వెళ్లి ఆ ముంచుకొస్తున్న సైన్యముతో కలిసి మా పై దాడి చేయకుండా నిలిపి వేయండి. కావున బుజాఖాలో వున్నటువంటి మా జాతి ప్రజలను మేము తిరిగి రప్పించుకొందుము. మేము తులైహాను ఎదురించినచో అతని అధీనములో వున్న మా ప్రజలను అతడు హత్య చేయునని లేదా వారిని బంధీలుగా చేసుకొననే ప్రమాదము మాకు గలదు.

హజ్రత్ అదీ (రజి) తమ తై తెగ మరల ఇస్లాం స్వీకరించిన సమాచారమును హజ్రత్ ఖాలిద్ (రజి)కు పంపిరి. ఈ విషయమును ఒక రచయిత ఇట్లు వ్రాసెను. 'తమ తెగను ఇస్లామీయ సైన్యములో చేరాలని ఆహ్వానించుట హజ్రత్ అదీ (రజి) గారి ఒక ఘన కార్యము.'

బనూ తై సైన్యము ఖాలిద్ (రజి) సైన్యములో చేరుట శత్రువు మొదటి ఓటమిగా మారెను. ఎందుకనగా వీరు అరబ్ ద్వీపములో శక్తివంతమైన తెగలుగా గుర్తించబడేవారు. అలాగే ఇతర తెగ ప్రజలు కూడ వీరిని గౌరవించేవారు.

తర్వాత హజ్రత్ ఖాలిద్ (రజి) జదీలా తెగను ఎదురించు ఉద్దేశముతో అన్సర్ వైపు బయలు దేరిరి. బదులుగా హజ్రత్ ఖాలిద్ (రజి) హజ్రత్ అదీ ఇట్లనిరి. తై తెగ ఉదాహరణ ఒక పక్ష వలె గలదు. జదీలా తెగ వాస్తవానికి బనూ తై రెండు చేతులలో ఒక చెయ్యి. నాకు కొన్ని రోజుల గడువు ఇవ్వండి. బహుశా అల్లాహ్ తఆలా జదీలా నుండి సన్మార్గము ప్రసాదించవచ్చును. ఎలాగైతే అల్లాహ్ తై తెగలోని మరో శాఖను దుర్మార్గము నుండి రక్షించెను. అనంతరం హజ్రత్ అదీ (రజి) వరుసగా చర్చలు జరిపిరి. వారు హజ్రత్ అదీ (రజి) బైఅత్ చేసిరి. వారు (రజి) జదీలా తెగలోని ఒక వెయ్యి సైనికులతో కలిసి ముస్లిముల వద్దకు చేరుకొనిరి.

తై తెగ ఇస్లాం స్వీకరించిన తర్వాత తులైహా అసదీ వైపు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) బయలు దేరిరి. వారు హజ్రత్ అకాషా (రజి) బిన్ మిహ్సన్, హజ్రత్ సాబిత్ (రజి) బిన్ అఖ్రమ్‌ను శత్రువుల సమాచారము తీసుకొని వచ్చుటకు ముందుకు పంపిరి. కాని శత్రువులు వారిద్దరిని హతమార్చిరి. ఇటువంటి పరిస్థితి ఫలితముగా హజ్రత్ ఖాలిద్ (రజి) తులైహాను ఎదురించుటకు తమ సైన్యమును సిద్ధము చేస్తుండిరి. ఇలా బుజాఖా ప్రాంతములో పోరాటం జరిగెను. వారు ఓటమికి గురైరి. తులైహా తమ అశ్వము ఎక్కి తమ భార్యను కూడ ఎక్కించుకొనెను. అనంతరం ఆమెతో కలిసి పారిపోయెను. మీలో స్తోమత గల వారు కూడ రణభూమి నుండి పారోపోవాలని తమ అనుచరులకు కూడ చెప్పెను. మరొక కథనము ప్రకారము రణభూమి నుండి పారిపోయి నఖ్లాలో బనూ ఖల్బ్ వద్ద నివాసము ఏర్పరచుకొనెను. అక్కడికి చేరుకున్న తర్వాత అతడు ఇస్లాం స్వీకరించెను.

అనంతరం అల్లాహ్ తఆలా బనూ ఫజారా, తులైహాను ఘోరాతి ఘోరంగా ఓడించిరి. మేము ఏ ధర్మమును వీడితిమో మరల అదే ధర్మములో చేరుతున్నామని బనూ ఆమిర్, సలీమ్, హవాజిన్ తెగలు ప్రకటించెను. వారు స్వయంగా వచ్చి ఇస్లాంలో ప్రవేశించిరి.

ముస్లిములను దహనం చేసి, వారి అవయవములను కోసి వేసి ముస్లిములను అవమానించిన వారిని బనూ ఆమిర్, అసద్, ఘత్ఫాన్, హవాజిన్, సలీమ్, తై తెగలు ముస్లిములకు అప్పగించనంత వరకు హజ్రత్ ఖాలిద్ (రజి) వారిలోని ఎవ్వరి బైఅత్ స్వీకరించలేదు. అనంతరం వారు (రజి) పూర్తి వివరములను హజ్రత్ అబూబక్ర్ (రజి) వద్దకు పంపిరి.

హజ్రత్ అబూబక్ర్ (రజి) సమాధానముగా ఇట్లు వ్రాసి పంపిరి. నువ్వు చేసిన దానికి, నీకు లభించిన సఫలమునకు అల్లాహ్ తఆలా నీకు ప్రతిఫలము నొసంగును. మీరు తమ ప్రతి పనిలో అల్లాహ్ తఆలాతో భయపడండి. (అన్నహ్ల్:129) اِنَّ اللّٰهَ مَعَ الَّذِيْنَ اتَّقَوْا وَّالَّذِيْنَ هُمْ مُّحْسِنُوْنَ అనగా ధర్మమును పాటించు వారి, సత్కార్యములు చేయువారి వెంట నిశ్చయముగా అల్లాహ్ వుండునని జ్ఞప్తియందుంచు కొనుము. మీరు అల్లాహ్ పనిలో సంపూర్ణ కృషి చేయండి. అలసత్వము వహించకూడదు. ఎవరైతే అల్లాహ్‌కు అవిధేయత వహిస్తారో, ఇస్లాంకు శత్రువులుగా వుంటారో వారిని హతమార్చినందున ఇస్లాంకు ప్రయోజనము కలుగుతున్నచో వారిని హతమార్చండి. హజ్రత్ ఖాలిద్ (రజి) ఒక నెల వరకు బుజాఖాలో నివాసముండిరి. హజ్రత్ అబూబక్ర్ (రజి) ఆదేశము మేరకు నేరస్తులకు కఠిన శిక్షలు విధించబడెను.

హజ్రత్ ఖాలిద్ (రజి) బనూ ఆమిర్ విషయమును పరిష్కరించి వారితో బైఅత్ తీసుకున్న తర్వాత

ఉయైన బిన్ హిస్న్, ఖుర్రహ్ బిన్ హువైరను బంధించి హజ్రత్ అబూబక్ర్ (రజి) వద్దకు పంపిరి. వారు (రజి) వారిని క్షమించి, ప్రాణాలతో వదలి పెట్టిరి.

ముగింపులో హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా హజ్రత్ ఖాలిద్ (రజి) బిన్ వలీద్ జఫర్ ప్రాంతము వుపై బయలు దేరుట, ఉమ్మె జిమల్ సల్మా బిన్తె మాలిక్ బిన్తె హుజైఫ, వీరే ఘత్ఫాన్, త్తై, సలీమ్, హవాజిన్‌లోని కొందరు బుజాఖాలో హజ్రత్ ఖాలిద్ (రజి) బిన్ వలీద్ చేతిలో ఓటమి చెందిరని తెలిపిరి. ఓటమి చెందిన ప్రజలను వీరు రెచ్చగొట్టి స్వయంగా వివిధ తెగలను పదే పదే సందర్శించి వారిని యుద్ధమునకు ఉసిగొల్పిరి. తద్వారా భీకర యుద్ధము సంభవించెను. ఉమ్మె జిమల్ హత్య, వారి ఇతర సానుభూతిపరుల ఓటమి, పారిపోవు వివరములను హుజూర్ ప్రస్తావించిన తర్వాత ఇట్లనిరి. ఇలా ఈ కుట్ర భగ్నమైనది. ద్వీపమైన అరబ్‌లోని ఉత్తర తూర్పు ప్రాంతములో మార్గభ్రష్టత్వము, తిరుగు బాటు అంతమైనది. అబూబక్ర్ (రజి) ప్రస్తావన ఇంకా కొనసాగును. ఇన్ షాఅల్లాహ్. ఇక్కడితో ప్రస్తుతం మగిస్తున్నాను.

ఖుత్బా సానియా కంటే ముందు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా గౌ॥ సాబిర బేగం గారు భర్త గౌ రఫీఖ్ అహ్మద్ బట్ ఆఫ్ సియాల్కోట్, గౌ॥ సురయ్యా రషీద్ గారు భర్త రషీద్ అహ్మద్ బాజ్వా ప్రస్తుత నివాసము కెనడా సద్గుణములను ప్రస్తావించి, వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి.

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మఁయ్యహ్దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమఁయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |